:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన - 14.02.2023 ::

:: గానం : శ్రీ పారుపల్లి శ్రీరంగనాథ్, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : వీధుల వీధుల విభుఁడేఁగీ నిదె । మోదము తోడుత మొక్కరో జనులు ॥
వీధుల వీధుల విభుఁడేఁగీ నిదె । మోదము తోడుత మొక్కరో జనులు ॥
॥ వీధుల ॥

**02.** చరణం : గరుడ ధ్వజ మదె కనక రథం బదె । అరదము పై హరి అలవాఁడె ।
ఇరుదెసల నున్నారు ఇందిరయు భువియు । పరఁగ పగ్గములు పట్టరో జనులు ॥
॥ వీధుల ॥

**03.** చరణం : ఆడే రదివో అచ్చర లెల్లరు । పాడేరు గంధర్వ పతులెల్లా ।
వేడుకతో వీఁడె విష్వక్సేనుఁడు । కూడి ఇందరునుఁ కొలువరో జనులు ॥
॥ వీధుల ॥

**04.** చరణం : శ్రీ వేంకటపతి శిఖరము ఛాయదె । భావింప బహు వైభవములవే ।
గోవింద నామపు ఘోషణ లిడుచును । దైవం బితఁడని తలఁచరో జనులు ॥
॥ వీధుల ॥

\- - -

:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన - 14.02.2023 ::

:: గానం : శ్రీ పారుపల్లి శ్రీరంగనాథ్, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : వీధుల వీధుల విభుఁడేఁగీ నిదె । మోదము తోడుత మొక్కరో జనులు ॥
వీధుల వీధుల విభుఁడేఁగీ నిదె । మోదము తోడుత మొక్కరో జనులు ॥
॥ వీధుల ॥

**02.** చరణం : గరుడ ధ్వజ మదె కనక రథం బదె । అరదము పై హరి అలవాఁడె ।
ఇరుదెసల నున్నారు ఇందిరయు భువియు । పరఁగ పగ్గములు పట్టరో జనులు ॥
॥ వీధుల ॥

**03.** చరణం : ఆడే రదివో అచ్చర లెల్లరు । పాడేరు గంధర్వ పతులెల్లా ।
వేడుకతో వీఁడె విష్వక్సేనుఁడు । కూడి ఇందరునుఁ కొలువరో జనులు ॥
॥ వీధుల ॥

**04.** చరణం : శ్రీ వేంకటపతి శిఖరము ఛాయదె । భావింప బహు వైభవములవే ।
గోవింద నామపు ఘోషణ లిడుచును । దైవం బితఁడని తలఁచరో జనులు ॥
॥ వీధుల ॥

\- - -